ప్రజాశక్తి
శనివారం 25 మే 2024
5
విజయనగరం



పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చీకటి దివాకర్ అన్నారు. జెవివి సమతా విభాగం ఆధ్వర్యంలో రెండోరోజు శుక్రవారం వేసవి వినోదం కార్యక్రమాన్ని నగరంలోని రామకృష్ణా నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివాకర్ హాజరయ్యారు. ముందుగా పిల్లలతో పర్యావరణ పరిరక్షణపై బొమ్మలు వేసే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కలిగించాలన్నారు. మొక్కలు నాటించి, వాతావరణం కలుషితం కాకుండా తగిన సూచనలు పిల్లలకు వివరించారు. పాలిథీన్ వల్ల నష్టాలు తెలియజేశారు. కూల్‌డ్రింక్స్ తాగొద్దని, మంచినీరు వేడిచేసుకుని తాగాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సింగింగ్, క్రికెట్, తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సమతా విభాగం రాష్ట్ర కన్వీనర్ నిర్మల, సాహితీ స్రవంతి సభ్యులు చంద్రికా రాణి, ఐద్వా జిల్లా నాయకులు జగదాంబ పాల్గొన్నారు.

ఇదీ రాజాం నియోజకవర్గంలో ఎస్‌డబ్ల్యుపిసిల పరిస్థితి

పర్యవేక్షణా లోపం
సంపద సృష్టికి శాపం

గ్రామాల్లో పారిశుధ్య మెరుగు కోసం 2016లో అప్పటి ప్రభుత్వం చెత్త నుంచి సంపద సృష్టి తయారీ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీంతో కొన్ని గ్రామాల్లో ఆ కేంద్రాలను నిర్మించారు. మరికొన్ని గ్రామాల్లో స్థల సమస్య ఏర్పడింది. నిర్మించిన చోట ఆచరణ లేక అలంకార ప్రాయంగానే మిగిలాయి. జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపమే చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు శాపంగా మారాయి. దీంతో గ్రామాల్లో అపారిశుధ్యం నెలకొంది. దీంతో ఎక్కడ చెత్త అక్కడే అన్న చందంగా తయారైంది.

తాటిపాడులో అలంకారప్రాయంగా ఉన్న సంపద సృష్టి కేంద్రం

సంకిలిలో రోడ్డు పక్కనే చెత్త పోగు

- అలంకారప్రాయంగా ఎస్‌డబ్ల్యుపిసిలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యాలు
- నిర్మాణాల్లోనూ జాప్యం
- నిర్మించినా వినియోగం శూన్యం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-రేగిడి

రాజాం నియోజకవర్గంలో రేగిడి, సంతకవిటి, వంగర, రాజాం మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో 120 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2016లో అప్పటి టిడిపి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు పంచాయతీలకు సంపద సృష్టి కేంద్రాల(ఎస్‌డబ్ల్యుపిసి)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించి మంజూరు చేసింది. గ్రామాల్లో సేకరించిన చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి, రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలన్నది వీటి ఉద్దేశం. అందులో భాగంగా మంజూరు చేసిన కేంద్రాల్లో నియోజకవర్గంలో కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తి కాగా, కొన్నిచోట్ల ఇంకా నిర్మాణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. సంపద తయారీ కేంద్రాలు పూర్తయిన చోట చెత్త నుంచి సంపద తయారీ మాత్రం కావడం లేదు.

పలు గ్రామాల్లో చెత్తను తీసుకువచ్చి బహిరంగ ప్రాంతాల్లో వేయడం, అవి దుర్గంధం వెదజల్లడంతో గ్రామస్తులు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొన్ని గ్రామాల ప్రధాన రహదారిలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు లేకపోవడంతో రోడ్లపైనే తడి, పొడి చెత్త వేసిన సందర్భాలున్నాయి. పొగ కారణంగా ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

కాగితాలకే పరిమితం

గ్రామాలను స్వచ్ఛ సంకల్ప గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చెత్తను ఎత్తేందుకు అంబాసిడర్లుగా కొంతమందిని నియమించారు. గ్రామ పంచాయతీ నుంచి వీరికి వేతనాలు, వాహనాలు సమకూర్చి, సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తీసుకెళ్లే ఏర్పాట్లు చేశారు. వాటిని తడి, పొడి చెత్తగా వేరు చేసి ఎరువుగా తయారు చేయాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. తయారైన ఎరువులు రైతులకు విక్రయించి తద్వారా ఆయా గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకునేలా ప్రణాళికలు రూపొందించారు. అయితే ఈ ప్రణాళికలు కాగితాలకే పరిమితం అయ్యాయి. సంబంధిత శాఖాధికారులు తూతూ మంత్రంగా పనిచేస్తున్నారే తప్ప ప్రభుత్వం లక్ష్యాన్ని అమలు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారుల పర్యవేక్షణ అసలే లేదని, దీంతో మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లోకి సచివాలయ ఉద్యోగులు.. ఉన్నతాధికారులు వచ్చే సమయంలో రోడ్లపైన బ్లీచింగ్ చల్లించి, చేతులు దులుపుకుంటున్నారని వాపోయారు.

- రేగిడి మండలంలో 39 పంచాయతీలుంటే, 27 పంచాయతీల్లో సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. సంకిలి, ఉంగరాడ, వన్నలి కండ్యాం, కొమిరి, చిన్ని శిర్లాం పంచాయతీల్లో పూర్తిగా నిర్మాణాలు చేపట్టలేదు. కోడిస, అప్పాపురం, దేవుదలలో వివిధ స్థాయిలో ఉన్నాయి.
- సంతకవిటి మండలంలో 34 పంచాయతీలకు 23 సంపద సృష్టి కేంద్రాలు పూర్తయ్యాయి. మిగిలినవి స్థలాలు లేక పూర్తి కాలేదు.
- వంగర మండలంలో 27 పంచాయతీలు ఉండగా కేవలం 14 మాత్రమే నిర్మించారు. మిగిలినవి నిర్మించలేదు.
- రాజాం మండలంలో 20 పంచాయతీలు ఉండగా14 సంపద సృష్టి కేంద్రాలు పూర్తయ్యాయి. మిగిలినవి స్థలాలు లేక నిర్మాణాలు చేపట్టలేదు.

వినియోగంలోకి తెస్తాం

గ్రామ పంచాయతీల్లో గతంలో నిర్మించిన చెత్త సంపద సృష్టి కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామ సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేసి ఆచరణలోకి తీసుకొస్తాం. వీటి నిర్వహణకు గ్రామ పంచాయతీలదే బాధ్యత. దీనిపై కార్యదర్శులకు ఆదేశాలు అందిస్తాం. సంపద సృష్టి కేంద్రాల వల్ల గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడుతుంది. ప్రజలు సహకరించాలి.

– శ్యామలకుమారి, ఎంపిడిఒ, రేగిడి

సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

27న రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ నెల 27న విద్యారంగంలో పరిణామాలు–సవాళ్లు అనే అంశంపై రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్‌చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని కెఎల్‌పురంలో శేషగిరి విజ్ఞాన కేంద్రం వద్ద సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30 గంటలకు శేషగిరి విజ్ఞాన కేంద్రం సెల్లార్‌లో విద్యారంగంలో పరిణామాలు – సవాళ్లు, కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాసనమండలి మాజీ ప్రొటెంస్పీకర్ విఠపు బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి సదస్సుకు రాష్ట్ర కార్యదర్శులు, ఉత్తరాంధ్ర జిల్లాల నాయకత్వం హాజరవుతారని చెప్పారు. ఉపాధ్యాయులు అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, పి.వాసుదేవరావు, సిహెచ్ తిరుపతినాయుడు, జి.రాజారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.శంకరరావు, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్ నగర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఈ నెల 27న జరిగే యుటిఎఫ్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, రామకృష్ణ, కె.శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 27న ఉదయం 9.30 గంటలకు శేషగిరి తృతీయ వర్ధంతి సందర్భంగా శేషగిరి విజ్ఞాన కేంద్రం సెల్లార్‌లో సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయిని నిజాయితీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

దొరికిన విలువైన సెల్‌ఫోన్‌ను ఓ ఉపాధ్యాయిని.. పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసి నిజాయితీని చాటుకున్నారు. వయోజన విద్యాశాఖలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న జయరాం, తన సోదరి, ఉపాధ్యాయిని హేమలత శుక్రవారం కలిసి వెళ్తుండగా రోడ్డుపై ఐఫోన్ దొరికింది. బాధితుడు ధీరజ్‌కుమార్ ఆందోళనతో వెతుకుతూ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అదే సమయంలో తమకు మొబైల్ దొరికినట్లు హేమలత, జయరాం ఫోన్ చేసి, చెప్పారు. వెంటనే ఆ ఫోన్‌తో స్టేషన్‌కు తీసుకొచ్చి పోలీసుల సమక్షంలో ధీరజ్‌కు అందజేశారు. వారికి ధీరజ్ కృతజ్ఞతలు తెలిపాడు. వారిద్దరి నిజాయితీని స్టేషన్ సిబ్బంది అభినందించారు.

విత్తనాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం

'ప్రజాశక్తి' కథనానికి జిల్లా వ్యవసాయాధికారి వివరణ

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులను రాయితీపై రైతులకు పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు తెలిపారు. 'ప్రజాశక్తి'లో శుక్రవారం ప్రచురితమైన 'ఖరీఫ్‌కు సన్నద్ధత ఏది?' అనే కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో సమావేశాలు ఏర్పాటు చేయలేదని వివరించారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో 2,87,375 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. అందులో వరి 2.35 లక్షల ఎకరాలు లక్ష్యంగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఖరీఫ్–2024 కాలానికి విత్తనాల సరఫరాకు 50,267 క్వింటాళ్లు కేటాయించినట్లు తెలిపారు. రైతుభరోసా కేంద్రాల్లో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుని, డబ్బులు చెల్లించిన రెండు రోజుల్లో విత్తనాలు సరఫరా చేస్తామని వెల్లడించారు. ధరలు నిర్దేశించకపోవడం వల్ల 9,620 క్వింటాళ్లు ముందుగా రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసి సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. నెలివాడ వద్ద ఉన్న ఎపి సీడ్స్ గోడౌనులో 3500 క్వింటాళ్ల విత్తనాలు ఆర్‌బికెలకు సరఫరా చేయటానికి సిద్ధంగా ఉంచామని తెలిపారు. ధరలు నిర్దేశించాక మిగతా విత్తనాలు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. విత్తన సరఫరాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

జిల్లాకు 2024–25 సంవత్సరానికి గాను 26,662 మెట్రిక్ టన్నుల యూరియా, 11,164 మెట్రిక్ టన్నుల డిఎపి, 2,235 మెట్రిక్ టన్నుల ఎంఒపి, 9,871 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 1545 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి... మొత్తం 51476 మెట్రిక్ టన్నుల ఎరువులు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో ఖరీఫ్‌లో రైతు భరోసా కేంద్రాల ద్వారా 18,359 మెట్రిక్ టన్నులు (30 శాతం) సరఫరా చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఆర్‌బికెల్లో 2294 మెట్రిక్ టన్నుల యూరియా, 201 మెట్రిక్ టన్నుల డిఎపి, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 1300 మెట్రిక్ టన్నుల యూరియా, 1200 మెట్రిక్ టన్నుల డిఎపి నిల్వలు ఉంచినట్లు వెల్లడించారు. ఆర్‌బికెల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి, అందుకనుగుణంగా ఎరువులు కూడా ముందస్తుగా ఉంచుతామని తెలిపారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరంకోట

ఓట్ల లెక్కింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షించారు. ఆయా శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సకాలంలో పూర్తి చేసేలా అన్ని వసతులతో లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లెండి కళాశాలలో చీపురుపల్లి, గజపతినగరం, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు. జెఎన్‌టియు–జివిలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు తెలిపారు. లెండి కళాశాల లెక్కింపు కేంద్రానికి మెప్మా పీడీ సుధాకరరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, జెఎన్‌టియు కేంద్రానికి డిప్యూటీ సిఇఒ రాజ్‌కుమార్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి ఇన్‌ఛార్జులుగా ఉంటారని వివరించారు. ఏర్పాట్లను వీరు పర్యవేక్షించాలని ఆదేశించారు. లెండి కళాశాలలో ఆర్‌అండ్‌బి, జెఎన్‌టియులో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలు ఏర్పాట్లు చేస్తాయన్నారు. మూడు రోజులు ముందుగానే లెక్కింపు గదుల్లో ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఆ రోజు ఉదయం 6 గంటలకే సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలవద్ద పటిష్టమైన బారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

లెక్కింపు ప్రక్రియ రాత్రి వరకూ కొనసాగితే, ఇబ్బంది పడకుండా లోపలా, వెలుపలా తగిన లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. సిబ్బందికి, ఏజెంట్లకు వేర్వేరుగా పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించాలని సూచించారు. ఏజెంట్లు నగదు చెల్లించి తీసుకొనే విధంగా భోజన కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పాత్రికేయుల కోసం రెండు చోట్లా రెండు మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ లెక్కింపు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. వీటిని డిపాజిట్ చేయడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైనప్పుడు తమవారికి సమాచారం అందించేందుకు పబ్లిక్ కమ్యూనికేషన్ గదులను ఏర్పాటు చేయాలని, అక్కడ మాత్రమే సెల్‌ఫోన్‌లో మాట్లాడటానికి అనుమతి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఒ ఎస్‌డి అనిత, వివిధ విభాగాల నోడల్ అధికారులు, వేదికల ఇన్‌ఛార్జులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరీక్షించాకే విత్తనాల సరఫరా

ప్రజాశక్తి – విజయనగరం ప్రతినిధి

మొలకల పరీక్ష నిర్వహించిన విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విటి రామారావు సూచించారు. విత్తన క్రయ, విక్రయాలకు సంబంధిన బిల్లులు కూడా రైతులకు తప్పక అందజేయాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్‌లో ఖరీఫ్ పంటల సాగు సన్నద్ధతపై విజయనగరం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది, ప్రయివేటు డీలర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందుల విక్రయాల్లో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. విత్తన సరఫరాపై, కొత్తరకం విత్తనాలు, ఎరువుల పంపిణీ, ఇ–క్రాప్, తదితర అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మొలకల పరీక్ష నిర్వహించి, నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని ప్రయివేటు డీలర్లను ఆదేశించారు. సీడ్ యాక్టు–1983 ప్రకారం విత్తన కొనుగోలు బిల్లులను కూడా రైతులకు అందజేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో తెచ్చిన విత్తనాలకు సంబంధించి మన రాష్ట్ర అనుమతి కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిలు నాగభూషణం, అన్నపూర్ణ, ఎంఎఒ, ఎడిఎసిఆర్, డిఎఒ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డిఇఒ పోస్టుల ఆన్‌లైన్ పరీక్షకు
1470 మంది అభ్యర్థులు

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- డిఆర్‌ఒ అనిత

మాట్లాడుతున్న డిఆర్‌ఒ అనిత

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిప్యూటీ డిఇఒల నియామకం కోసం శనివారం నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షకు అభ్యర్థులంతా అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని డిఆర్‌ఒ ఎస్.డి.అనిత చెప్పారు. పరీక్షకు 1470 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై డిఆర్‌ఒ శుక్రవారం తన ఛాంబరులో సమీక్షించారు. జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో ఆన్‌లైన్ పరీక్ష శనివారం ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతు దన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన వారిని అనుమతించరని స్పష్టంచేశారు. రాజాంలోని జిఎంఆర్‌ఐటిలో 300 మంది, చింతలవలసలోని ఎంవిజిఆర్ కళాశాలలో 250 మంది, భోగాపురం మండలంలోని అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 170 మంది, బొబ్బిలిలోని స్వామి వివేకానంద ఇంజినీరింగ్ కళాశాలలో 90 మంది, గాజులరేగ వద్దనున్న సీతం కళాశాలలో 150, అయాన్ డిజిటల్ జోన్‌లో 510 మంది పరీక్షకు హాజరు అవుతున్నట్టు తెలిపారు. రాజాంలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థ విజయనగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఉదయం 5.30, 6 గంటలకు ప్రత్యేక బస్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌తోపాటు ఒరిజినల్ ఫొటో గుర్తింపుకార్డు తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఎపిపిఎస్‌సి అధికారులు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

సులోచనకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్

సులోచనకు అవార్డు అందజేస్తున్న మండపాక రవి

ప్రజాశక్తి – విజయనగరం కోట

అన్నమాచార్య కీర్తన పోటీలో నగరానికి చెందిన కె.సులోచనకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్, రోటరీ దసిగి పేరాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన అన్నమాచార్య కీర్తన కాంపిటేషన్ –2024 గ్లోబ్ పోటీలు నిర్వహించారు. కళారంగంలో ఆరితేరిన ఆరుగురు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సీనియర్ టీంలో పాల్గొన్న సులోచనకు మూడో బహుమతి లభించింది. ఈమేరకు బహుమతిని, ఎక్సలెన్స్ పత్రాన్ని ప్రముఖ మృదంగ విద్వాంసులు, రోటరీ మ్యూజిక్ అకాడమీ ప్రిన్సిపల్ మండపాక రవి, రోటరీ క్లబ్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ శ్రీకాంత్ తదితరులు సులోచనకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు శేఖర్, రోటరీ క్లబ్ కార్యదర్శి సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు అభినందన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గత విద్యా సంవత్సరంలో కడప జిల్లా మైదుకూరులో జరిగిన ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్–17 వాలీబాల్ పోటీలలో ఉమ్మడి విజయనగరం బాలుర జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం వాలీబాల్ జట్టు క్రీడాకారులను డిఇఒ ప్రేమ్ కుమార్ అభినందించారు. స్పోర్ట్స్ కిట్, నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ఎల్‌వి రమణ, పోరాం ప్రధానోపాధ్యాయులు కె.సన్యాసి నాయుడు, దెందేరు పీడీ కె.కృష్ణంరాజు , బాలుర జట్టు కోచ్ కెవిఎన్ రాజు, నాగన్న, రమణ పాల్గొన్నారు.

రాజులుచెరువు కబ్జా

- జెసిబితో చదును చేసే యత్నం
- అనుమతులు లేకుండా చెట్లు నరికివేత
- ఆగ్రహించిన రైతులు
- తహశీల్దార్‌కు ఫిర్యాదు

చెరువు గర్భాన్ని చదును చేస్తున్న జెసిబి

శృంగవరపుకోట పట్టణంలో పెద్ద వీధి నుంచి చింతావీధి వరకు, గాంధీనగర్ ప్రాంతాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ ప్రాంతాలను ఆనుకుని రాజులుచెరువు ఉంది. పట్టణ నడిబొడ్డున అత్యంత విలువైన ప్రాంతానికి ఆనుకొని ఉన్న చెరువు కావడంతో ప్రతిరోజూ ఏదో ఒకచోట ఆక్రమణకు గురవుతూనే ఉంది. 28 ఎకరాల పైచిలుకు ఉండే ఈ చెరువుగర్భం నేడు 20 ఎకరాలు కూడా లేదు. ఈ చెరువు గర్భం ఎంత వేగంగా ఆక్రమణకు గురవుతుందో దీన్నిబట్టే అర్థమవుతుంది.

ప్రజాశక్తి-శృంగవరపుకోట

శృంగవరపుకోట పట్టణంలోని రాజులుచెరువు కబ్జాల బారిన పడుతోంది. చెరువు గర్భం రోజురోజుకూ ఆక్రమణకు గురవుతూనే ఉంది. కబ్జాలు, అనుమతులు లేకుండా చెట్లు నరికివేయడంపై మండల, జిల్లా స్థాయి అధికారులకు రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలకు వెనుకాడుతున్నారు. దీంతో యథేచ్ఛగా ఆక్రమణలతోపాటు చెట్ల నరికివేత కొనసాగుతుందని స్థానిక రైతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజుల చెరువుకు చెందినదిగా రైతులు చెబుతున్న స్థలాన్ని చదును చేస్తూ, ఏపుగా పెరిగిన భారీ వృక్షాలను శుక్రవారం అనుమతులు లేకుండా జెసిబితో తొలగించి, కలపను ట్రాక్టర్‌తో కొందరు వ్యక్తులు రవాణా చేసేందుకు సిద్ధమయ్యారు. సమాచారం తెలుసుకున్న రైతులు వెంటనే అక్కడకు చేరుకుని స్థలాన్ని చదును చేస్తున్న జెసిబిని అడ్డుకున్నారు. కలపతో రవాణాకు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్‌ను అడ్డగించి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గత తహశీల్దార్‌గా శ్రీనివాసరావు ఉన్న సమయంలో కూడా ఇలాంటి సంఘటన జరిగితే రైతులు ఫిర్యాదుచేశారు. సర్వే నంబరు 462లో ఆక్రమణలు జరిగాయని, చెరువు గర్భాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి నోటీసులు ఇస్తామని ఆయన తెలిపారు. ఇంతలో ఆయన బదిలీపై వెళ్లిపోయారు. ఈసారి చెరువు స్థలాన్ని చదును చేయడమే కాకుండా అందులో కలపను తొలగించి, అక్రమంగా రవాణా చేస్తున్నారని, చెరువులోకి నీరు వచ్చే కాలువను కూడా పూడ్చివేశారని రైతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువు హద్దులు నిర్ధారించి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఉపసర్పంచ్ మోపాడ కుమార్ ఆధ్వర్యంలో రైతులు ఎన్.సూరిబాబు, చంద్రశేఖర్ రావు, వసంత సత్యం, మోపాడ శ్రీను, చిప్పాడ శేషగిరిరావు, అప్పారావు, లక్ష్మి, ఈశ్వరమ్మ, సూర్యనారాయణ, జగదీష్, నాయుడు, ఎర్నాయుడు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఆక్రమణలు అడ్డుకోవాలని నిరసన తెలియజేస్తున్న రైతులు

కఠిన చర్యలు తీసుకోవాలి

చెరువు ఆక్రమణ, అనుమతులు లేకుండా చెట్లు నరికివేతపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా చెట్లు నరికితే, ఆ చెట్టు ఖరీదుకు రెండు నుంచి ఐదు రెట్లు సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జరిమానాగా కట్టాల్సి ఉంది. నీరు, గాలి, భూమి, చెట్టు (వాల్టా) చట్టాన్ని సక్రమంగా అమలు పరచడం ద్వారా పర్యావరణానికి హాని చేసే చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం కఠిన తీసుకోవాలి.

– బొబ్బిలి రామకృష్ణ, న్యాయవాది, శృంగవరపుకోట

విద్యాసదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జామి/గరివిడి

ఈ నెల 27న శేషగిరి తృతీయ వర్ధంతి సందర్భంగా శేషగిరి విజ్ఞాన కేంద్రం సెల్లార్‌లో జరిగే స్మారకోపన్యాసం రాష్ట్ర స్థాయి విద్యా సదస్సును జయప్రదం చేయాలని యుటిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరావు, నాయకులు ఎ.సత్యశ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జామి, గరివిడి ఎంఇఒ కార్యాలయం ఎదుట సదస్సు పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 'విద్యారంగంలో పరిణామాలు - సవాళ్లు' అనే అంశం పై ప్రధాన వక్తగా ప్రముఖ మేధావి, విద్యారంగంలో దేశ, విదేశాల్లో పరిశోధన చేసి ఎన్నో పుస్తకాలు రచించిన, శాసనమండలి ప్రొటెమ్ స్పీకర్‌గా పనిచేసిన విఠపు బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎన్. వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్‌లు, ఉత్తరాంధ్ర నాయకత్వం హాజరు అవుతారని అన్నారు. ఉపాధ్యా యులు, యువత ఈ సదస్సుకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. రాజారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి వాసుదేవరావు, తాతంనాయుడు, కోశాధికారి శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు జనార్ధనరావు, జె.గణపతి, ఎస్. ముత్యాలు, శేఖర్, బి చంద్రరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న బెట్టింగ్

ప్రజాశక్తి - గుర్ల

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడే రోజులు దగ్గర పడుతుండగా గ్రామాలలో బెట్టింగులు ఊపందుకున్నాయి. పార్టీ అభ్యర్థులు గెలుపు పైన, ప్రభుత్వం ఏర్పాటు పైన, గ్రామాల్లో ఏ పార్టీకి మెజార్టీ వస్తుందన్న దానిపైన బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని టిడిపి కార్యకర్తలు, వైసిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని వైసిపి కార్యకర్తలు బెట్టింగులు కాస్తున్నారు. టిడిపి నుంచి లక్ష రూపాయలు, వైసిపి నుంచి రూ.70వేలకు బెట్టింగులు జరుగుతునట్లు వినికిడి. గ్రామాలలో ఏ పార్టీకి ఎంత మెజారిటి వస్తుందని ఇరు పార్టీల కార్యకర్తలు బెట్టింగులు కాస్తున్నారు. బూతులు వారీగా తమ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయని ఒకటికి రెండు సార్లు లెక్కలు వేసుకొని మరి బెట్టింగులు కాస్తున్నారు. గెలుపు ఓటములు ఎలావున్న బెట్టింగులలో ఓడిపోయిన వ్యక్తులు వారి కుటుంబాలు అప్పులు పాలు కావడం ఖాయమని పలువురు అంటున్నారు. ఇది ఇలా ఉంటే యువకులు క్రికెట్ ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం కూడా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారని తెలిస్తోంది.

పచ్చిరొట్ట పైర్లతో భూసారం

శృంగవరపుకోట: పచ్చిరొట్ట పైర్లతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని సంత గౌరమ్మపేట, వినాయకపల్లి గ్రామాలలో పచ్చిరొట్ట విత్తనాలతో పాటు నవధాన్యాలు, అపరాల విత్తనాలను శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూసారాన్ని పెంచేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలిగ, పుల్లిపెసర మొదలైన పచ్చిరొట్ట విత్తనాలు, నవధాన్యాలు, అపరాల విత్తనాలను పంపిణీ చేశామని ఇవి వరి పంట విత్తడానికి ముందుగా వేసుకొని భూములో కలియుదున్నాలని తద్వారా భూసారం తిరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎఎ రవి, జెడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోతు దుక్కులతో దిగుబడులు సాధ్యం

రేగిడి: ఖరీఫ్ వ్యవసాయానికి పొలాల్లో లోతైన దుక్కులతో పంటలు దిగుబడులు సాధించవచ్చునని శాస్త్రవేత్తలు, వ్యవసాయ మండల అధికారి గిరడ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పంట పొలాల్లో లోతు పొడి దుక్కులు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. పొడి దుక్కులు లేకుండా భూమిని ఖాళీగా వదిలేయడం వల్ల కలుపు మొక్కలు పెరుగుతాయని వివరించారు. దీంతో భూమిలో భూసారం లేకుండా పోతుందన్నారు. ఆ తర్వాత వేసిన పంటలకు అధికంగా రసాయన ఎరువులు వేయవలసి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో వేసవిలో పొలాన్ని లోతు దుక్కుల మీద దృష్టి పెట్టాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మే నెలలో కురిసే తొలకరి జల్లులను రైతులు వినియోగించుకోవాలన్నారు. పొలాన్ని దాదాపు 8,10 అంగుళాల లోతులో దుక్కులు దున్నాలని శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు.

వివాదాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి - భోగాపురం

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వివాదాలకు దూరంగా ఉండాలని సిఐ ఎ.రవికుమార్ అన్నారు. మండలంలోని గూడెపు వలస గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ తర్వాత ఎవరు గెలిచినా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. మందు గుండు సామాన్లు కూడా గ్రామాల్లో కాల్చరాదని తెలిపారు. ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడీవేడిగా మేజర్ పంచాయతీ సమావేశం

ప్రజాశక్తి - కొత్తవలస

కొత్తవలస మేజర్ గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశం పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కన్నబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశం ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఎటువంటి తీర్మానాలు లేకుండానే ఉన్న అంశాలపైనే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ సభలో ఎటువంటి కొత్త అంశాల పైన చర్చించకూడదని గ్రామాల పరిధిలో ఉన్న తాగునీరు, పారిశుధ్యం విద్యుత్ పైనే చర్చించాలని కోరారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు సభ్యులు కర్రీ సోమేశ్వరి మాట్లాడుతూ తాము నివాసం ఉండే ప్రాంతంలో పారిశుధ్యం లోపించిందని, పారిశుధ్య కార్మికులను వీధిలో తుడిచి పోగు పెట్టిన చెత్త తొలగించాలని కోరిన పారిశుధ్య కార్మికులు ఎదురు సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు సభ్యులైన తమ పరిస్థితి అలా ఉంటే, ప్రజల పరిస్థితి ఏమి కావాలని ఆవేద వ్యక్తం చేశారు. ఐదవ వార్డు సభ్యులు అప్పికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో విశాఖ అరకు ప్రధాన రహదారిపై సుమారు 25 రోజుల నుంచి వీధి దీపాలు వెలగటం లేదని చెప్పినా కనీసం మరమ్మతులు చేపట్టలేదన్నారు. చింతలదిమ్మ ప్రాంతంలో వీధి కొళాయిలకు ట్యాప్‌లు బిగించే ప్రయత్నం కూడా చేయకపోవడంతో తాగునీరు రోడ్డు పాలు అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి కర్రీ ధర్మారావు మేజర్ పంచాయతీ కార్యాలయంలో పనిచేసే బిల్ కలెక్టర్లను

మాట్లాడుతున్న సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి

అభినందించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అధిక మొత్తంలో ఇంటి పన్నులు వసూలు చేశారని, కానీ ఇంకా మొండిబకాయలు అలాగే ఉన్నాయని వారి చేత కూడా కట్టే ప్రయత్నం చేయించాలని సభ్యులకు తెలిపారు. కొంతమంది గృహ నిర్మాణదారులు ఇంటి పన్ను ఎగ్గొట్టేందుకు ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారని గృహ నిర్మాణాలకు అనుమతులు పొంది కమర్షియల్ వ్యాపారాలు చేపడుతున్నారని వాటిపై దృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలో ప్లాస్టిక్ అధిక మొత్తంలో వాడుతున్నారని, ప్రత్యేక కార్యచరణ ప్రారంభించాలని ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. షాపు యజమానులు డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయని వారిపై కఠినంగా వ్యవహరించి అపరాదా రుషం విధించేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

షాపుల అద్దే సకాలంలో చెల్లించాలి

కొత్తవలస మేజర్ పంచాయతీకి సంబంధించి 22 షాపుల అద్దెలు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి కోరారు. పంచాయతీ షాపుల యజమానులతో గ్రామ పంచాయతీ భవనంలో పంచాయతీ ఇఒ కన్నబాబు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకు పంచాయతీ షాపులు సంబంధించి 60 లక్షల రూపాయలు బకాయి ఉన్నాయని, వాటిని సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నాలుగు నెలలుగా పంచాయతీ స్లీపర్స్ జీతాలు బకాయి పడ్డామని, వారికి జీతాలు చెల్లించాలని తెలిపారు. గత నాలుగు నెలల గ్రామ పంచాయతీ కాంట్రాక్ట్, గ్రీన్ అంబాసిడర్ జీతాలు పెండింగ్‌లో ఉన్నందున ప్రతి ఒక్కరు త్వరితగతిన చెల్లించాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో 22 షాపుల ప్రతినిధులు పాల్గొన్నారు.

వికలాంగ పిల్లల గుర్తింపు

ప్రజాశక్తి - రామభద్రపురం

మండల పరిధిలోని వికలాంగ విద్యార్థులను గుర్తించి బడుల్లో చేర్పించేందుకు సమగ్ర శిక్ష, స్థానిక భవిత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ గిరిజన గ్రామాల్లో సర్వే చేపట్టారు. జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అధికారి ప్రేమ్ కుమార్ ఆదేశాలతో మండల విద్యా శాఖాధికారులు తిరుమల ప్రసాద్,పెంటయ్య పర్యవేక్షణలో చదువులకు దూరంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను, ఇప్పటివరకు పాఠశాలల్లో చేరని వికలాంగులను, మధ్యలో విద్యకు దూరమైన వారి వివరాలు సేకరిస్తున్నారు. చదువు వల్ల ప్రయోజనాలు, వికలాంగుల సంక్షేమానికి అమలవుతున్న రాయితీలు, సదుపాయాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. సాధారణ విద్యార్థులతో సమానంగా వికలాంగులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి గుర్తించిన అందరినీ బడుల్లో చేర్చడానికి వీలుగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలను బడుల్లో చేర్పించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఐఇఆర్‌పి చింతల రాజేశ్వరి తెలిపారు. చదువుకునే వికలాంగులకు ఉచితంగా ఉపకరణాలు మంజూరవుతాయని, పాఠశాలలో చేరేవారికి ప్రతినెలా రూ.300 చొప్పున రవాణా భత్యాన్ని చెల్లిస్తారని, వినికిడి, దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా ట్యాబులు ఇస్తారని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు జాతీయ

సర్వే చేస్తున్న సిబ్బంది

ఉపకార వేతనం కింద ఏడాదికి రూ.9 వేల నుంచి రూ.11 వేలవరకు మంజూరు చేస్తున్నారని తెలిపారు. చదువుల్లో బాగా రాణించేవారికి ఉన్నత విద్య, ఉపాధికి అవకాశాలు ఉన్నాయని, వైకల్య శాతం అధికంగా ఉన్న వారికి సదరం ధ్రువపత్రం ఆధారంగా పింఛను, బస్సు, రైలులో ఉచిత ప్రయాణానికి పాస్ కూడా మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాలకు రాలేని వారి ఇళ్లకే ఉపాధ్యాయులు వచ్చి అవసరమైన బోధనతో ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. పబ్లిక్ పరీక్షలలో 10 మార్కులకే ఉత్తీర్ణత, సహాయకులతో పరీక్ష రాసే అవకాశం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తప్పనిసరిగా విద్య పట్ల ఆకర్షితులై ఈ నెలాఖరులోగా అడ్మిషన్లు పొందాలని ఎంఇఒ తిరుమల ప్రసాద్ కోరారు.

ఖరీఫ్‌కు విత్తనాలు సిద్ధం

ప్రజాశక్తి - కొత్తవలస

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు సిద్ధంగా ఉంచాలని, అందుకు వ్యవసాయాధికారులంతా సమాయత్తం కావాలని జిల్లా వ్యవసాయాధికారి విటి. రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ఎల్ విజయ ఆధ్వర్యంలో కొత్తవలస ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లో 5 మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు, డివిజన్ పరిధిలో గల డీలర్స్ వ్యవసాయ సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ పద్ధతులపై, శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాలు, వరి విత్తనాలని పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డీలర్స్ తప్పని సరిగా వారికిచ్చిన విత్తనాలను మొలక 85శాతం వచ్చిన తరువాత మాత్రమే రైతులకు పంపిణీ చేయాలన్నారు. డీలర్స్‌కు ఇచ్చిన విత్తనాలు లాట్ వారీగా ఉంచాలని సూచించారు. ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రాయించాలని, రైతులకి తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎడిఎ అన్నపూర్ణ, డిఆర్‌సి ఎడిఎ చంద్రశేఖర్, ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, విఎహెచ్ ఎఎస్, ఎఇఒ, ఎంపిఇఒ, ఐదు మండలాల డీలర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- బొబ్బిలి

మండలంలోని పారాది సబ్ స్టేషన్ 11కెవి ఫీడర్‌లో స్తంభాలు వేయనుండడంతో సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇఇ డి.కిరణ్ కుమార్ చెప్పారు. ఎం.పనుకువలస, కొత్తపెంట, మెట్టవలస, గున్నతోటవలస, గొర్లెసీతారాంపురం, నారాయణప్పవలస, గొల్లలపేట, ఎస్.సీతారాంపురం, రొంపల్లి, కాశిందొరవలస, అప్పలరాజుపేట గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

26న విద్యుత్తు అంతరాయం

రేగిడి: మండలంలోని ఉంగరాడ మెట్ట 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి ఉంగరాడమెట్ట పరిసర ప్రాంతాల వారికి ఈనెల 26 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ హరి బాబు శుక్రవారం తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్‌లో భాగంగా మరమ్మతులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అందుకు పరిసర ప్రాంత గ్రామాల విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైలు పట్టాలపై ఆగిన లారీ

ప్రజాశక్తి - గజపతినగరం

మండల కేంద్రంలో లోడుతో వెళున్న లారీ శుక్రవారం రైలు పట్టాలపై నిలిచిపోయింది. దీంతో గజపతినగరం, మెంటాడ వైపు వెళ్లే వాహనాలకు, రైలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు వెంటనే చొరవ చూపి జెసిబి సహాయంతో లారీని పక్కకు నెట్టడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

ట్రాక్‌పై నిలిచిపోయిన లారీ

హత్య కేసులో నిందితుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- బొబ్బిలి

హత్య కేసులో నిందితుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం కమ్మవలసలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు మేరకు.. కమ్మవలస గ్రామానికి చెందిన పి.తవిటినాయుడు ఈఏడాది ఫిబ్రవరి 20న భార్యపై ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేశాడు. హత్య కేసులో అరెస్టు అయిన తవిటినాయుడు బెయిల్ పై బయటకు వచ్చి పొలంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

ఎడ్లబండి నుంచి జారిపడి బాలుడు మృతి

ప్రజాశక్తి - గజపతినగరం

ఎద్దుల బండి నుంచి జారిపడి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గంగచోళ్లపెంట గ్రామానికి చెందిన తామడ అఖిల్ (9) అతని తాతకు సంబంధించిన ఇసుకతో కూడిన ఎడ్ల బండిపై ముందు భాగంలో కూర్చుని ఉండగా ఎత్తు పల్లాలు రావడంతో బండి పై నుంచి జారిపడి చక్రాల కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అఖిల్‌ను వెంటనే కెజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదత్ ఛాయలు అలుముకున్నాయి.

నిఘా నేత్రాలకు దృష్టి లోపం

పనిచేయని సిసి కెమెరాలు

తప్పించుకు తిరుగుతున్న నేరస్తులు

ప్రజాశక్తి - రామభద్రపురం

ఇటీవల నేరాలు పెరిగి నేరగాళ్లు, చిల్లర దొంగలు పెట్రేగి పోతూ వరస దొంగతనాలతో గ్రామాల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. పోలీసు యంత్రాంగం సీసీ కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసి నేరాల అదుపునకు కృషి చేస్తున్నామని చెబుతున్నప్పటికీ ఈ నిఘా నేత్రాలు, సాంకేతిక లోపంతో డొల్లతనం కనిపిస్తోంది. నిఘా నేత్రాలకు దృష్టి లోపం ఏర్పడినట్లు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇప్పటి వరకు ఏ ఒక్క నేరస్తుడునూ పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించలేదంటే వాటి పరిస్థితి ఎలాగుందో అర్థం చేసుకోవచ్చును.

మండల కేంద్రంలో కొన్ని నెలల కిందట జరిగిన చోరీ, అడ్డుకున్న మహిళ, ఆమె భర్తను కొట్టి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తెంపుకుని పోయిన ఘటన నుంచి, పలు ఆలయాల్లో దేవుని నగలు, హుండీలు చోరీ చేసుకుపోయిన వాటిలో ఇంతవరకు నేరగాళ్ళు పట్టుబడలేదు. నిఘా నేత్రాల్లో కూడా ఆచూకీ దొరకలేదు. ఇటీవల ఎస్‌బిఐ సేవా కేంద్రంలో చోరీకి పాల్పడి రూ.1.66 లక్షల నగదుతో పాటు ల్యాప్‌టాప్, చెక్ బుక్స్, ఎటిఎం కార్డులు దొంగిలించిన నేరస్తుడు దర్జాగా, భయం, బీతి లేకుండా దొంగిలించిన ఎటిఎం కార్డులు ద్వారా నగదు తీసేందుకు సాలూరు రోడ్డులో ఉన్న ఎస్‌బిఐ, కరూర్ వైశ్యా బ్యాంక్ ఎటిఎం సెంటర్లల్లో ప్రయత్నం చేసినట్లు ఆదారాలు ఉన్నప్పటికీ ఇంతవరకు అక్కడ ఉన్న బ్యాంక్ సీసీ ఫుటేజ్, పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పబ్లిక్ సీసీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తుని ఆచూకీ తెలుసుకోలేకపోవడం సీసీ కెమెరాల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఇక్కడ స్థానిక ఎస్‌బిఐ ఆదీనంలో ఎటిఎం సెంటర్ హిటాచి అనే ఔట్ సోర్సింగ్ సంస్థ రన్ చేస్తుంది. మొదట ఇదే సెంటర్‌లో నగదు తీసేందుకు ప్రయత్నం జరిగినట్లు గుర్తించి ఇక్కడ సీసీ ఫుటేజ్ కోసం పోలీసులు స్థానిక బ్రాంచ్ మేనేజరుకు వివరాలు ఇచ్చినప్పటికీ సుమారు 5 రోజుల తరువాత నెట్ వర్క్ సమస్య కారణంగా ఆ సమయంలో ఫుటేజ్ రాలేదని తెలపడం గమనార్హం. ఇదే దొంగతనం అదే ఎటిఎంలో జరిగితే పెద్ద నష్టం జరిగి అప్పుడు కూడా నెట్ వర్క్ సమస్యే అని తెలియజేస్తారా అని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిమోట్ కంట్రోల్‌తో సీసీ ఫుటేజ్ పరిశీలించి ఎక్కడో ఉండి ఇక్కడ నెట్‌వర్క్ సమస్య అని తేల్చి చెప్పడం విడ్డూరంగా ఉంది. స్థానిక బ్రాంచ్‌కి సమస్య ఎప్పటి నుంచి ఉందో తెలియజేయకపోవడం వారి ఆధ్వర్యంలోనే రన్ అవుతున్న ఎటిఎం సెంటర్లో లోపాలు, సౌకర్యాలు తెలుసు కోకుండా ఇలా నెట్వర్క్ సమస్య వల్ల సీసీ ఫుటేజ్ ఇవ్వలేక పోతున్నామనడం ఎస్‌బిఐ వంటి అతి పెద్ద బ్యాంకు అధికారులు స్పందనకు నిదర్శనంగా చెప్పుకోవచ్చును. పబ్లిక్ సీసీ కెమెరాలులో వచ్చిన ఫుటేజ్ క్లియర్‌గా లేకపోవడంతో దొంగ ఆచూకీ దొరకలేదు. ఇలా ఈ నిఘా నేత్రాల పనితీరు ఉంటే ఎంత పెద్ద నేరం చేసినా తప్పించుకోవచ్చు అనే ధీమా నేరగాళ్లకు ఇచ్చినట్లేనని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు



పని చేయని సీసీ కెమెరా

In the Court of the VII Additional District and Sessions Judge Cum Family Court, Eluru, West Godavari District

I.A. No. 456/2024
M.V.O.P. 321/2014

Between:
K.Dhana Lakshmi and Others ...*Petitioners*
AND
G.Appalanaidu and Others ...*Respondents*

నోటీసు

ఏలూరు 7వ అదనపు జిల్లా జడ్జి గారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు O.P. లో రెండవ, మూడవ రెస్పాండెంటు అయిన

2. J.Adinarayana, Owner of APSRTC Hire Bus No. AP 35 V 2569, Kasapet, Lakkavaram Post, S.Kota Mandal, Vijayanagaram District.

3. Putta Venkata RAmana, S/o. Narayana, Conductor in APSRTC, AP 37 V 2569, R/o. Brahman Veedhi, Old SBI Bank, Vijayanagaram District.

మీరు **ది. 30-5-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** పై సదరు కోర్టులో స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పిటిషనర్ తరపున తెలియజేయడమైనది.

పిటిషనరు తరపున న్యాయవాది
బి.వి.కృష్ణారెడ్డి, న్యాయవాది
ఓవర్ బ్రిడ్జి దగ్గర, సింగువీధి
ఏలూరు ఎన్.ఆర్.పేట, ఏలూరు,
ది.19-5-2024 సెల్: 9848689999

In the Court of the VII Additional District and Sessions Judge Cum Family Court, Eluru, West Godavari District

I.A. No. 457/2024
M.V.O.P. 322/2014

Between:
Ch.Satya Kumari and Others ...*Petitioners*
AND
G.Appalanaidu and Others ...*Respondents*

నోటీసు

ఏలూరు 7వ అదనపు జిల్లా జడ్జి గారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు O.P. లో రెండవ, మూడవ రెస్పాండెంటు అయిన

2. J.Adinarayana, Owner of APSRTC Hire Bus No. AP 35 V 2569, Kasapet, Lakkavaram Post, S.Kota Mandal, Vijayanagaram District.

3. Putta Venkata RAmana, S/o. Narayana, Conductor in APSRTC, AP 37 V 2569, R/o. Brahman Veedhi, Old SBI Bank, Vijayanagaram District.

మీరు **ది. 30-5-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** పై సదరు కోర్టులో స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పిటిషనర్ తరపున తెలియజేయడమైనది.

పిటిషనరు తరపున న్యాయవాది
బి.వి.కృష్ణారెడ్డి, న్యాయవాది
ఓవర్ బ్రిడ్జి దగ్గర, సింగువీధి
ఏలూరు ఎన్.ఆర్.పేట, ఏలూరు,
ది.19-5-2024 సెల్: 9848689999

In the Court of the VII Additional District and Sessions Judge Cum Family Court, Eluru, West Godavari District

I.A. No. 458/2024
M.V.O.P. 352/2014

Between:
M.Varalakshmi and Others ...*Petitioners*
AND
G.Appalanaidu and Others ...*Respondents*

నోటీసు

ఏలూరు 7వ అదనపు జిల్లా జడ్జి గారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు O.P. లో రెండవ, మూడవ రెస్పాండెంటు అయిన

2. J.Adinarayana, Owner of APSRTC Hire Bus No. AP 35 V 2569, Kasapet, Lakkavaram Post, S.Kota Mandal, Vijayanagaram District.

3. Putta Venkata RAmana, S/o. Narayana, Conductor in APSRTC, AP 37 V 2569, R/o. Brahman Veedhi, Old SBI Bank, Vijayanagaram District.

మీరు **ది. 30-5-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** పై సదరు కోర్టులో స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పిటిషనర్ తరపున తెలియజేయడమైనది.

పిటిషనరు తరపున న్యాయవాది
బి.వి.కృష్ణారెడ్డి, న్యాయవాది
ఓవర్ బ్రిడ్జి దగ్గర, సింగువీధి
ఏలూరు ఎన్.ఆర్.పేట, ఏలూరు,
ది.19-5-2024 సెల్: 9848689999

విజయనగర్ బయోటెక్ ఎమ్‌డి మృతి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని కొప్పెర్ల విజయనగర్ బయోటెక్ పరిశ్రమ ఎమ్‌డి దాట్ల రంగరాజు (93) విశాఖపట్నంలోని తమ స్వగృహంలో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సీతాదేవితోపాటు ముగ్గురు కుమారులు తిరుపతిరాజు, రాఘవరాజు, వివేకానందరాజు, కుమార్తె శ్రీదేవి ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా చెరుకుపల్లెకు చెందిన ఈయన సాదారణ ఉద్యోగిగా జీవితం ప్రారంబించి అంచెలంచెలగా పారిశ్రామిక వేత్తగా ఎదిగి ఉన్నత శిఖరాలను అందుకోగలిగారు. కొప్పెర్లలో మొక్కజొన్న పరిశ్రమ స్థాపించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. ఈ ప్రాంతాల్లో రైతుల వ్యవసాయ ఆలోచనలను మార్చిన ఘనత ఆయనదేనని చెప్పాలి. రైతులతో మొక్కజొన్న సాగు చేయించి సకాలంలో మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారు. పారిశ్రామిక వేత్తగా ఉన్నత శిఖరాలను అందుకోగలిగారు. పరిశ్రమలో 90 శాతం మందికి స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఈయనదే. ఈ ప్రాంతాలలో విద్య, వైద్యం, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పనలో తమ వంతు కృషి చేశారు. ఆయన మృతి మండలంలోని పలువురుని తీవ్ర శోకంలోకి తీసుకువెళ్లింది. ఆయన మృతి మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబుతో పాటు మండలంలోని ఎంపిపి మహంతి కళ్యాణి, జెడ్‌పిటిసి మహంతి సీతాదేవి, సర్పంచులు, ఎంపిటిసిలు, పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు సంతాపం తెలిపారు. శనివారం విశాఖపట్నంలో అంత్యక్రియలు జరగనున్నాయి.



మహారాజశ్రీ విజయనగరం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఫోరం
CC 2/2024

Between:
చిక్క మెహర్ సుభాష్ ......పిర్యాది
And :
కేతల నారాయణరావు & others ...రెస్పాండెంట్సు
To
కేతల శివ క్రిష్ణ, S/o నాగేశ్వరరావు, D.No. 21-1-97, కమ్మవీధి, ఫూల్‌బాగ్ రోడ్డు, విజయనగరం.

పై నెంబరు కేసులో కంప్లయినెంటు, రెస్పాండెంట్సు వద్ద నుండి అడ్వాన్సు సొమ్ము రాబట్టే నిమిత్తం పై నెంబరు కేసు దాఖలు చేయగా సదరు కేసు **తే 6-6-2024దీ**కి వాయిదా వేసినారు. గాన సదరు **తేదీన ఉదయం 10-30 నుండి 5-00 గంట**ల మధ్య పై కోర్టులో ఖుద్దున కాని, ప్లీడరు ద్వారా కాని హాజరయి మీ యొక్క వాదనలు తెలియపర్చుకోవలెను. లేని యెడల సదరు కేసు మీ పరోక్షమందు పరిహరించడం జరుగునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

డి.తవిటయ్య
న్యాయవాది,
విజయనగరం

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM
E.A.2/2024 :: E.P. /2024 :: O.S.123/2008

Between:
Allu Appalanaidu and others ....Petitioners
And:
Jagarapu Sreerama Murthy (Died) and others ....Respondents/ Judgment Debtors
To
Nirujogi Roja, W/o Appalanaidu, Aged 45 years, Hindu, Residing at Pavada Village, Jami Rev. Mandal, Vizianagaram District

NOTICE

Take notice that the petitioners filed the above E.A.2/2024 in E.P. /2024 in O.S.123/2008 under Sec. 146 of C.P.C., to permit them to be added as Decree Holders 1 to 4 being the Class-I legal heirs of late Allu Apparao and Allu Satyavathi for prosecuting the Execution Petition for recovery of amount due under the Decree dated 07-11-2012 and the said E.A. 2/2024 stands posted to **19-06-2024** for notice to you. If you got any objection for the said petition you can appear in person or through an advocate and file your objections if any on **19-06-2024 at 10-30 A.M** in the above Court.

L.SATYANARAYANA.
Advocate for the Petitioners
Plot No.25, D.No.20-18/1-25,
Sainath Colony,
Near M.R.College Stadium,
VIZIANAGARAM-535002

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM.
O.S. 694/2024

Between:
EXCEL MINERALS, Represented by its Managing Partner Vineeth Khanna ....Plaintiff
And:
The Chair Person -cum- Managing Director, MIDEAST Integrated Steels Ltd., New Delhi and another ......Defendants
To
D-1 The Chair Person -cum- Managing Director, MIDEAST Integrated Steels Ltd., H-1, Zamrudpur Community Centre, Kailash Colony, New Delhi - 110 048
D-2 Plant Manager, MIDEAST Integrated Steels Ltd., Kalinga Nagar, Industrial Complex, Khurunti (PO), Jajpur Road, Odisha - 755 026.

NOTICE.

Take notice that the plaintiff filed the above suit for recovery of an amount of Rs. 17,23,662-90 Ps., together with subsequent interest from the defendants in which you are the defendants 1 & 2 and the said suit stands posted to 11-07-2024 for notice to you. If you got any objection in the above suit you can appear in person or through an advocate and file your objections if any on **11-07-2024 at 10-30 A.M** in the above Court.

L.SATYANARAYANA.
Advocate for the Petitioners
Plot No.25, D.No.20-18/1-25,
Sainath Colony,
Near M.R.College Stadium,
VIZIANAGARAM-535002

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
OS 345/2017

శ్రీ ఇర్రింకి నరశింహమూర్తి ......వాది
యెదిరి
శ్రీమతి వొబ్బిలిశెట్టి మాణిక్యాలు (Died) వగైరాలు .....ప్రతివాద్లు
To
D3. శ్రీ వొబ్బిలిశెట్టి సత్యనారాయణ, S/o father name not known, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి, ప్లాట్ నెం: 13, శ్రీ నిలయం, ముత్యాలమ్మ కోవెల ఎదురు రోడ్, తోటపాలెం, విజయనగరం.
D4. శ్రీ వొబ్బిలిశెట్టి తేజ, S/o సత్యనారాయణ, ఉద్యోగి Rest ditto
D5. శ్రీ వొబ్బిలిశెట్టి సుధీర్, S/o సత్యనారాయణ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ Rest ditto

మీపైని, యితర ప్రతివాదులపైని పై నెంబరు దావాలో గల షెడ్యూలు దాఖలా ఆస్థికి సదరు దావాలో వాదిగారు సంపూర్ణ హక్కుదారులుగా నిర్ధారించుటకున్నూ తదుపరి సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిలో గల అక్రమ కట్టడములు తొలగించి ఖాళీ చేసి స్వాధీనము పొందుటకున్నూ డిక్రీ కోరుచూ పై కోర్టువారి వద్ద దావా దాఖలు చేసి యున్నారు. కావున సదరు దావాలో మీకు యే విధమైన ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా కాని, వకీలు ద్వారాగాని **తే 20-06-2024దీన ఉదయం 10-30 ని॥**లకు సదరు కోర్టువారి యెదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు, అందుకు సంబంధించిన దస్తావేజులతో మీ స్టేట్‌మెంటును దాఖలు చేసుకొని మీ వాదనను వినిపించుకోవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది. కాగా యిది పై కోర్టువారి ఉత్తర్వులుపైని ప్రకటించడమయినది.

శ్రీ పోతుల రాంబాబు
వాది త॥ న్యాయవాది, విజయనగరం,
సెల్ : 9998458999